GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జిఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల/నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు/మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు సంప్రదించండి: 8919710365, 7382990365, 8498972434 కాల్/మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 213 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 24-01-2025 | పేజీలు : 3

# దావోస్ లో తెలంగాణ ధమాకా




## పెట్టుబడుల సాధనలో రేవంత్ సర్కార్ రికార్డ్

**టీ మీడియా, జనవరి 22,హైదరాబాద్ బ్యూరో:**
పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న సీఎం రేవంత్ బృందం.. అనుకున్న దానికంటే ఎక్కువగా పెట్టుబడులను ఆకర్షించింది. తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం రేవంత్ టీమ్ సక్సెస్ అయ్యింది. ఈ సదస్సులో ఏకంగా లక్షా 78 వేల 950 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు సాధించింది. కొత్త ఒప్పందాలతో 49 వేల 500మందికి ఉద్యోగాలు రానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెట్టుబడుల సాధనలో ఇదే అతి పెద్ద రికార్డు. ఈ సదస్సులో పదికిపైగా సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించి పెట్టుబడులు ఆకర్షించింది రేవంత్ సర్కార్.దావోస్ పర్యటనలో అమెజాన్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. హైదరాబాద్‌లో ఏకంగా 60,000వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ భారీ విస్తరణ దిశగా నిర్ణయం తీసుకుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోఅదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించేందుకు ఇన్ఫోసిస్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ 750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం సాగుతుంది. టిల్మాన్ గ్లోబల్ హెల్డింగ్స్‌తో రూ.15 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి ఎంవోయూ కుదుర్చుకుంది.సన్ పెట్రోకెమికల్స్, కంట్రోల ఎస్, జేఎస్?డబ్ల్యూ కంపెనీలు రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో 45,500 కోట్లు, కంట్రోల్ ఎస్ కంపెనీ 10వేల కోట్లు, జేఎస్?డబ్ల్యూ కంపెనీ రాష్ట్రంలో 800 కోట్లు, స్కై రూట్ కంపెనీ 500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. వీటితో పాటు హెచ్‌సీఎల్, యూనీలివర్, విప్రో కంపెనీల విస్తరణ ఒప్పందాలతో భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 16 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 47,550 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

## రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలు శిక్ష

### నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ



**టీ మీడియా, జనవరి 22,ముంబయి :**
చెక్ బౌన్స్ కేసులో దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించింది. ఆయనపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మూడు నెలల్లో ఫిర్యాదుదారుడికి రూ.3.7లక్షల పరిహారం చెల్లించాలని అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశించింది.2018లో మహేశ్ చంద్ర అనే వ్యక్తి వర్మపై ఈ చెక్ బౌన్స్ కేసును వేశారు. అయితే 2022 ఏప్రిల్‌లో రూ.5000 నగదు పూచీకత్తుతో కోర్టు వర్మకు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై గత ఏడేళ్లుగా వాదనలు జరుగుతున్నాయి. రామ్‌గోపాల్ వర్మ కోర్టుకు హాజరు కాలేదు. దీంతో న్యాయస్థానం జనవరి 21న(మంగళవారం) రామ్‌గోపాల్ వర్మకు శిక్షను విధిస్తూ అంధేరీ మేజిస్ట్రేట్ వైపీ పూజారి నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేశారు.అంధేరీ కోర్టు తీర్పుపై స్పందించారు వర్మ. "ఈ కేసు గురించి స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నా. ఇది 7 ఏళ్ల క్రితం జరిగిన విషయం. నా మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ.2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో ఉన్నందున దీనిపై ఇంతకు మించి ఏమీ చెప్పలేను' అని రామ్ గోపాల్

## రాహుల్ గాంధీకి అస్వస్థత

### ఎన్నికల ర్యాలీ రద్దు



**టీ మీడియా, జనవరి 22,న్యూఢిల్లీ :**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనారోగ్యం పాలవ్వడంతో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ముస్తఫాబాద్‌లో ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ గాంధీ నిర్వహించాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా వైద్యుల సూచన మేరకు రాహుల్ గాంధీ పాల్గొనాల్సిన ప్రచార సభ రద్దైందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. అయితే శుక్రవారం మాదిపూర్‌లో జరగాల్సిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొనాల్సి ఉంది. బహుశా రాహుల్ ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత రేపు జరిగే భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని దేవేందర్ తెలిపారు.

### దావోస్‌లో ఆసక్తికర పరిణామం..

## ముగ్గురు సీఎంల రౌండ్ టేబుల్ భేటీ

**టీ మీడియా, జనవరి 22,దావోస్ :**
లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య రౌడ్ టేబుల్ మీటింగ్ జరిగింది. ఈ చర్చల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. రాష్టాల అభివృద్ధి, టెక్నాలజీ ప్రగతి, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లపై వారు ప్రధానంగా చర్చించారు. అలాగే దేశం, రాష్ట్రాల అభివృద్ధి దృష్టికోణం, సంక్షేమం, ఆర్థిక వ్యవస్థ, ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిస్రప్షన్, స్థిరత్వం, ఉద్యోగ కల్పన, భవిష్యత్తు దిశలపై మూడు రాష్ట్రాల




ముఖ్యమంత్రులు రౌండ్ టేబుల్ మీటింగ్‌లో చర్చించినట్లు అధికారులు తెలిపారు.అత్యధిక పెట్టుబడులను రాబట్టడమే లక్ష్యంతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్‌లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఏపీ, తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించాయి. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో ఆ కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అటు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సైతం తమ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు దావోస్‌లో శాయశక్తులా కృషిచేస్తున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ పర్యటన ఎఫెక్ట్




### గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కోసం నిధుల విడుదల

**టీ మీడియా, జనవరి 22,అమరావతి:**
ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం కింద 90 మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం పాలనా అనుమతులు జారీ చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 76 రహదారి పనులకు రూ.275 కోట్లు ఖర్చు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా 5 ఏళ్ల పాటు రహదారి నిర్వహణ కోసం రూ.18.76 కోట్లు వెచ్చిచేందుకూ ఆనుమతి మంజూరు చేసింది. పీఎం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుంచి రూ.163 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ.111 కోట్లలను రహదారుల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు.90 పీవీటీజీ గ్రామాల్లో పీఎం జన్ మన్ కింద 76 రహదారి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి త్వరితగతిన మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.275 కోట్లతో పనులు చేపట్టేందుకు పాలనానుమతి జారీ చేసింది. ఈ మేరకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.పవన్ కల్యాణ్ పర్యటన: గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకే రహదారుల నిర్మాణం చేపట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇటీవల అల్లూరి జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ పలు రోడ్ల నిర్మాణానికి, పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు కష్టాల్లో తోడుగా ఉన్నామని చెప్పటానికే మన్యం జిల్లాలో పర్యటిస్తున్నానని పవన్ చెప్పారు. మెత్తం 100 కి.మీ మేర 120 రోడ్లకు పవన్ శంకుస్థాపన చేశారు. డోలీ మోతలు లేని రాష్ట్రం దిశగా ముందుకెళ్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు.డోలీ మోయడం అత్యంత బాధాకరం: ఈ రోజుల్లో కూడా డోలీ కట్టి నలుగురు మోయడం అత్యంత బాధాకరమని పవన్ కల్యాణ్ అన్నారు. గిరిజన యువత తలచుకుంటే వాళ్ల జీవితాల్లో మార్పు వస్తుందని వ్యాఖ్యానించారు. 2000 గ్రామాలకు రోడ్లు లేవని దానికి రూ.2,849 కోట్లు అవుతుందని తెలిపారు. గిరిజన గ్రామాల రోడ్లకు ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తామని మిగతా నిధులు కేంద్రం నుంచి తీసుకుని రోడ్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో కాఫీ, చిరుధాన్యాలు పండిస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉన్నాయని ఇలా నా దృష్టికి ఎన్ని సమస్యలు వచ్చినా సీఎం చంద్రబాబుకు వివరిస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## స్వదేశానికి పయనమైన సీఎం చంద్రబాబు

### ఢిల్లీలో షెడ్యూల్ ఇదే



**టీ మీడియా, జనవరి 22,ఢిల్లీ:**
ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం దావోస్ నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. జూరిచ్ వినాశ్రయం నుంచి స్వదేశానికి పయనం అయ్యారు. గురువారం రాత్రికి నేరుగా 1 జన్‌పథ్‌లోని నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లరు.వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై ఏపీలో పరిశ్రమల అనుకూల విధానాల సీఎం వెల్లడించారు. ప్రభుత్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థలకు ఆహ్వానం పలికారు. ముఖాముఖి భేటీలు, సదస్సులు, చర్చలు నిర్వహించారు. మెర్ ఎస్కే నుంచి మైక్రోసాఫ్ట్ వరకూ ప్రపంచ స్థాయి సంస్థలు, సీఈవోలతో చర్చలు జరిపారు. సీఎం చంద్రబాబు బృందం నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్‌లో విజయం సాధించింది. ఢిల్లీలో కేంద్రమంత్రులు, ప్రముఖులతో భేటీ శుక్రవారం పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులను చంద్రబాబు కలవనున్నారు. కేంద్ర ఆర్థిక, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులతో భేటీ కానున్నారు. ఫిబ్రవరి 1న పార్లమెంటు ముందుకు కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు.ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌ని మర్యాదపూర్వకంగా కలుస్తారు. అనంతరం కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ తరువాత విజయవాడ బయలుదేరనున్నారు. సమయం ఇస్తే పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని సైతం సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉంది.



## తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం

### రూ.60,000 కోట్ల తో డేటా సెంటర్

**టీ మీడియా, జనవరి 22,హైదరాబాద్ బ్యూరో:**
పెట్టుబడుల సాధనలో దూసుకుపోతోంది తెలంగాణ రాష్ట్రం. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దావోస్ వేదికపై మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, అమెజాన్ వెబ్ సర్వీసెస్కంపెనీతో రూ.60,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దావోస్ లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి

మిగతా 3లో..

# నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామంలో రెడ్డి సేవా సంఘం నూతన భవన నిర్మాణానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే చిన్నమందడి గ్రామాభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఉగాది నుంచి సన్న బియ్యం**

రానున్న ఉగాది పండుగ నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయబడతాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మామిడిమడ గ్రామ హరిత హోటల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్, జిల్లా అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అభయహస్తం భరోసా**

వనపర్తి పట్టణంలో శ్రీనివాసపురం 8వ వార్డుకు చెందిన పోలికల విశ్వనాథం గురువారం మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పోలికల బాలస్వామి ఉమ్మల్ల రాములు గుజ్జుల నరసింహ బొంగిని శివ దేవర్ల తిరుపతయ్య జక్కుల రమేష్ అందరు కలిసి మరణించిన పోలికల విశ్వనాథం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాన్గల్ రోడ్డు 7 వ వార్డుకు చెందిన చీర్ల ఆంజనేయులు గురువారం మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన చీర్ల ఆంజనేయులు గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**సుభాష్ చంద్రబోస్ జయంతి**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ అధ్యక్షతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నీ పురస్కరించుకొని గురువారం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలోని ఆలయం ముందు ఏర్పాట్లు చేసిన హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో గంధర గోళం

- అర్హతలున్నా జాబితాల్లో పేర్లు సున్నా
- అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం



**టి మీడియా,జనవరి 23, ఎండపల్లి:**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకాలగురించి క్షేత్రస్థాయిలో విచారణ జరపడానికి మండలకేంద్రంలో గ్రామ సభలో ఏర్పాటు చేసిన గ్రామసభ గంధర గోలంగా మారింది. గ్రామ పంచాయతీ లొ నిర్వహించిన సభలో సంబంధిత అధికారుల జాబితాలో అర్హులని నిర్ధారించిన వారి పేర్ల వివరాలు విన్న తర్వాత, గ్రామ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హత లేని కొంతమంది అనర్హులను కూడ జాభితాలో చేర్చి అసలైన అర్హులకు అన్యాయం చెసారని, అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు అధికారుల ను నిలదిసారు. ఇప్పటికైనా సర్వేను సమగ్రంగా నిర్వహించి,అర్హులైనా అందరికి తగిన న్యాయం చేయాలని అర్హులైన వారికి పథకాలు అందెల చూడాలని అధికారులను నిలదిసారు. తదనంతరం టీ మీడియా రిపోర్టార్ తహసీల్దార్ రవికాంత్ ను వివరణ కోరగా తను మాట్లాడుతూ...హార్హులైన వారు తమ పేర్లు జాభితాలో రానియెడల మళ్ళీ అప్లికేషన్ ఇవ్వాలని గ్రామస్తులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్ద ని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు 480, ఇండ్ల స్థలం లేనివారు 116, కొత్త రేషన్ కార్డులు 96, రేషన్ కార్డులో మార్పులు చేర్పులు 111,రైతు భరోసాకింద 56,ఎకరాలు తొలిగించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ భరోసా 61మంది అర్హులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. లిస్ట్ లొ పేరు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలొ స్థానిక ఎం ఆర్ ఓ రవికాంత్, ఆర్ ఐ అశ్విన్,అగ్రికల్చర్ ఆఫిసర్,లావణ్య,మౌనికగ్రామ పంచాయతి సెక్రటరి ప్రభాకర్, ఆశా కార్యకర్తలు,నాయకులు ఎండీ ఆభి,సత్యనారాయణ రావు, అశోక్,ప్రసాద్,రమణ రెడ్డి, కమలాకర్,వెంకట్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి సంస్మరణ సభ

- గంధం చిన్న బాలయ్యకు ఘన నివాళులు



**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
అమరజీవి గంధం చిన్న బాలయ్య 5 వ, సంస్మరణ సభ వేడుకను గంధం చిన్న బాలయ్య ఆత్మీయ అభిమాన కమిటీ కన్వీనర్ గంధం నాగరాజు ఆధ్వర్యంలో గురువారం వనపర్తి పట్టణంలో తరుణి బంకేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలు పార్టీల నాయకులు, వక్తలు, కవులు, కళాకారులు ముఖ్య అతిథులుగా హాజరై అమరజీవి గంధం చిన్న బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, నాయకులు మాట్లాడుతూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గంధం చిన్న బాలయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ప్రతి వ్యక్తికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన వ్యక్తి దృఢ సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన విగ్రహాన్ని వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేయాలని రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల, గాయకులు కవి ఎం ఎ సత్తార్, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, డాక్టర్ భగవంతు, నాగర్ కర్నూల్ టిడిపి అధ్యక్షులు బి రాములు, బిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, జిల్లా బిజెపి అధ్యక్షులు సబిరెడ్డి వెంకట్రెడ్డి, సి చిరంజీవి, తాడిపర్తి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న, టిడిపి నాయకులు డి బాలరాజు, మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి, రాజనగరం రాజేష్, సాయిలీల, ఎల్లయ్య, గంధం ప్రసాద్, మాజీ సర్పంచ్ గోర్ల రాములు, మైనార్టీ నాయకులు రహీం, మాజీ సర్పంచ్ కురుమయ్య, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

**ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్**

ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హరిజనవాడ పాఠశాలలో అమరజీవి గంధం చిన్న బాలయ్య సంస్మరణ సభ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హరిజనవాడ ప్రాథమిక పాఠశాల నుండి జిల్లా పరిషత్ హరిజనవాడ పాఠశాలగా అప్గ్రేడ్ కావడానికి గంధం చిన్న బాలయ్య కృషి మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిలో, విద్యార్థుల వసతుల కల్పనలో ఆయన సహాయ సహకారాలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరువలేనివని ఆయన అన్నారు. బాలయ్య స్ఫూర్తితో పాఠశాల విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకులారం భరత్ భూషణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నయవంచనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- 30వ వార్డు కౌన్సిలర్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
ప్రజలకు వార్డు సభల గురించి సమాచారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యం ప్రజాపాలన వార్డు సభ గ్రామసభలో భాగంగా గురువారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 30 వార్డులో జరిగినటువంటి వార్డు సభలో వార్డు కమిటీ చైర్మన్గా సభకు అధ్యక్షత వహించిన స్థానిక కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జరిగిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చినటు వంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు వృద్ధాప్య పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇప్పటికే మూడుసార్లు దరఖాస్తు తీసుకున్నారన్నారు మళ్లీ కొత్తగా వార్డు సబల పేరుతో కొత్త నాటకానికి తెర లేపారు అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇవ్వాలని లేని ఎడల ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో నిర్వహించిన అటువంటి సర్వేలో దరఖాస్తుదారుల ఎంపికలో ఓపిక లేని అధికారులు సంప్రదించకుండానే అర్హులు కారని జాబితా తయారు చేశారు. 152 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 40 మందిని మాత్రమే ఎంపిక చేశారని అసలైన పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని సాక్ష్యంతో సహా గ్రామసభలో చూపించారు.

ఇప్పటికైనా అధికారులు మేల్కొని పేద ప్రజల ఆర్తిని అభ్యర్థించాలని కోరారు. గురువారం జరిగినటువంటి వార్డు సవల సమాచారాన్ని ప్రజలకు చేర వేయడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా విఫలమయ్యారని గతంలో ప్రతి వార్డులో ప్రజలందరికీ సమాచారం అందించడానికి టామ్ టామ్ చేయించి మైకు ద్వారా ప్రచారం చేసి గ్రామసభకు రావాలని వార్డు సభకు రావాలని ఆహ్వానించేవారు మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన కూడా పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు అన్యాయం జరుగుతే కమిషనర్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు వార్డు అధికారి అరుణ్ కుమార్, అశోక్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ ముక్తదార్, తిరుపతయ్య, లక్ష్మి, హిమబిందు, మురళి, రమణ, శివాజీ సభ్యులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15 తర్వాత ఎండలు

- హైదరాబాద్వాతావరణ శాఖ



**టి మీడియా, జనవరి 23, హైదరాబాద్:**
రాష్ట్రంలో రాగల మూడు, నాలుగు రోజుల పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తూర్పు, ఈశాన్య జిల్లాలతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాల్లో పొగమంచు కురుస్తుందని వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అన్నారు. ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయని, ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందంటున్న వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్నతో ఈటీవీ ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి. తెలంగాణలో వచ్చే మూడు, నాలుగు రోజులు పొగమంచు ఎక్కువగా ఉంటుంది. తెల్లవారుజామున చలిగా ఉంటుంది. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయి."– డాక్టర్ నాగరత్న, వాతావరణ శాఖ సంచాలకులు

## నేతాజీ యువతకు ఆదర్శం



**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
మై భారత్ , నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ చిత్ర పటానికి పూల మాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత దేశ భక్తి కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు నేతాజీ అడుగుజాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధి కి మార్గదర్శి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్, అధ్యాపకులు శ్రీను, చంద్రశేఖర్, మద్దిలేటి, భాస్కర్, నిస్వార్థ ఆర్గనైజేషన్ శరత్, మహేష్, అర్విండ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,, జనవరి23 ,మేడ్చల్ :**
టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని గురువారం బోయినపల్లి తన నివాసం యందు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ శంకర్ యాదవ్ మేడ్చల్ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ ప్రశాంత్, మరియు సంతోష్ పాల్గొనడం జరిగింది.

## ఘన సన్మానం


**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ స్టేట్ సెక్రటరీగా నియమకమైన జి.టి. శ్యామ్ నివాసంలో కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సి. విశ్వం బాబు మాట్లాడుతూ జి.టి శ్యామ్ ఇలాంటి పదవులు ఎన్నో అధిరోహించాలని కోరుతూ మానవ హక్కుల ఉల్లంఘనకు ఎటువంటి భంగం వాటిలిన వాటి పరిరక్షణకు పాటుపడాలని కోరుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోర్ల.శైలన్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన పీక భరత్



**టీ మీడియా,జనవరి 23,గోదావరిఖని :**
గోదావరిఖని 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పీక భరత్ తన జన్మదినం సందర్భంగా గురువారం కటుకు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్త దానం చేసారు. గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ లో సర్జరీ నిమిత్తం పాజిటివ్ బ్లడ్ అవసరం పడగ భరత్ వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. 44వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ ముస్తఫా, సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ దూళికట్ట సతీష్,పీక అరుణ్ కుమార్, భరత్ ను అభినందించారు.

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఎంఐఎం



**టీ మీడియా,జనవరి 23,గోదావరిఖని :**
గోదావరిఖని అశోక్ నగర్ లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2025 గైడ్స్ ను గోదావరిఖని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ ఖాద్రి మాట్లాడుతూ...ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేతఅందుకు ఎంఐఎం కృషి అని అన్నారు. బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనార్టీ గురుకులాల అంకురార్పణ ఎంఐఎం పార్టీ కృషితో తెలంగాణ రాష్ట్రంలో రెండవ అధికార భాషగా గుర్తించేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేసిందని,ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేక్ ఖాద్రి అన్నారు. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో 10వ తరగతి వార్షిక పరీక్ష కీలకమని ఈ పరీక్షల్లో ఉత్తీర్ణం అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్స్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దిగువంత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్తు తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 20 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు,సాలారే మిల్లత్ తర్వాత తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీలు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం ముస్లింల విద్యాభివృద్ధి కోసం ఆగమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నగర నాయకుడు మీర్ జాకీర్ అలీ మాట్లాడుతూ...తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీల సారథ్యంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 30 పాఠశాలలను స్థాపించి 30 వేల మంది విద్యార్థులకు ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికే దక్కుతుందని అన్నారు. నేడు ముస్లింలు క్రీడల్లో,ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్,గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీలు,షేక్ హుస్సేన్ బాజీ,సయ్యద్ ఖాదర్ అలీ,పార్టీ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ మోయిన్,మహమ్మద్ హమీద్, జావీద్, రహీముద్దీన్, రమేష్,షేక్ యాకుబ్,మహమ్మద్ హమీద్,నిజాం,తాజ్, నజీర్,రఫీక్,శంకర్.ఎన్టి పిసి టౌన్ మహమ్మద్ రహీం,సంపత్,ఆఫీస్, జహంగీర్ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


- ఉద్యాన శాఖ డైరెక్టర్ ష యాస్మిన్ భాష,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్, ఉజ్జన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల గురుకుల విద్యాలయంలో వారు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో 0% డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, వీటితోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులను నిర్మిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 43 పనుల మంజురీలను కోరుతూ, ఉద్యాన శాఖ తరఫున మంజూరు చేసే తుంపర సేద్యం కు సంబంధించి 3600 యూనిట్లను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నేరుగా నివేదికలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదవారికె ప్రభుత్వ ఫలాలు

- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**టీ మీడియా జనవరి 23:ఎండపల్లి**
మండలం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాల కొరకు దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ సభలో భాగంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల యొక్క ఫలాలను అర్హులైన పేదవారికి ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తాము అని ఆర్థికంగా డబ్బులు ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో ఫలాలు అందజేయబొమని, లిస్టులో పేర్లు రానంత మాత్రాన ఇల్లు,రేషన్ కార్డులు రావు అని భయభ్రాంతులకు గురి కావద్దని ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని లిస్టులో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని, ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ,ఉన్నత అధికారులు,తహసీల్దార్ రవికాంత్,డిప్యూటీ ఎం ఆర్ ఓ అనిల్,ఆర్ ఐ అశ్విన్,తాజా మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్,తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేష్,శైలందర్ రెడ్డి, నాయకులు సంఘ రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల విజయ్,గాజుల శ్రీనివాస్,రమేష్,నరేష్, కరోబర్ హరీష్, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్‌కు ఘనంగా నివాళులు

- బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్



**టీ మీడియా, జనవరి 23, వనపర్తి బ్యూరో :**
బిజెపి వనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ వార్డు నాగవరం తండాలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ పరమ దేశభక్తుడు అపర మేధావి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధించగలమని నమ్మి అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి లక్షలాది మందిని నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం, పురుషోత్తం రెడ్డి , జ్యోతి రమణ, కదిరే మధు, జిల్లా నాయకులు భాశెట్టి శ్రీను, సీతారాములు, పెద్దిరాజు, గోపీనాథ్ యాదవ్ , కృష్ణ గౌడ్, పట్టణ నాయకులు రాజశేఖర్ గౌడ్, సంద వెంకటేష్, నల్లవోతుల అరవింద, రవికుమార్, నవీన్ చారి, గోవింద్, వెంకటేష్, ఎద్దుల రాజు, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

**సంవిధాన్ గౌరవ అభియాన్**

వనపర్తి మున్సిపాలిటీ 11వ వార్డు నాగవరం తండాలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన ప్రతిసారి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా మిస్సైల్ మాన్ మైనార్టీ వర్గానికి చెందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దళిత సామాజ వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ ని మొట్ట మొదటిసారిగా ఆదివాసి జాతికి సంబంధించిన ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా రాజ్యాంగబద్ధంగా అత్యున్నత పదవైన రాష్ట్రపతిగా బిజెపి ఎంపిక చేసిందని భారతీయ జనతా పార్టీకి అదే విధంగా నరేంద్ర మోడీకి పార్టీ కన్నా రాజ్యాంగమే శిరోధార్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ జ్యోతి రమణ, మీడియా ఇన్చార్జి పెద్దిరాజుగోపీనాథ్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజశేఖర్ గౌడ్, దంతోజు నవీన్ చారి, ఎద్దుల రాజు,గేశ్వర్, మాజీ సర్పంచ్ గోవింద్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**టీ మీడియా, జనవరి 22, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ అమరచింత మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0( 26 క్లోట్లు )ద్వారా మంచి నీటి సరఫరా ట్యాంకుల అభివృద్ధి పథకానికి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ అమృత్ 2.0 ద్వారా ప్రతి ఇంటింటికి మంచినీటి సరఫరా అందించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ వైస్ చైర్ పర్సన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, కంబాల పురం రాము, మున్సిపల్ కౌన్సిలర్లు,బిజెపి ఫ్లోర్ లీడర్ అశోక్ కుమార్ సూరి, అంజి, బాలకృష్ణ,ఆనంద్, లక్ష్మికాంత్, భాస్కర్, మాల శ్యామ్, నరసింహ, కురుమూర్తి, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు..

- మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా పాత క్యాడర్



**టీ మీడియా, జనవరి 22,పటాన్‌చెరు:** కాంగ్రెస్‌లో విభేదాలు పీక్స్‌కు చేరాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు రోడ్డెక్కారు. సేవ్ కాంగ్రెస్- సేవ్ పటాన్ చెరు అంటూ నిరసనకు దిగారు. కాంగ్రెస్ నేతలు, శ్రేణులపై మహిపాల్ రెడ్డి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌పై కాట శ్రీనివాస్ గౌడ్ వర్గం కార్యకర్తలు దాడి చేశారు. ఆఫీస్‌లోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. క్యాంప్‌లో ఉన్న కేసీఆర్ ఫోటోను తొలగించి సీఎం రేవంత్ ఫోటో పెట్టారు. ఇప్పటివరకు అక్కడ సీఎం రేవంత్ ఫోటో ఎందుకు లేదని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీరుపై స్థానిక కాంగ్రెస్ నేతలు, కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు గుర్రుగా ఉన్నారు. నియోజకవర్గంలో మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారని.. కాంగ్రెస్ శ్రేణులపై దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతకుముందు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలోని ఓ వర్గం నేతలు, కార్యకర్తలకు నిరసన చేపట్టారు.ఎమ్మెల్యే అనుచరులు దాడి చేస్తున్నారని ఆరోపించారు. పాత, కొత్త నేతల మధ్య పంచాయితీ తేల్చాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు చౌరస్తా దగ్గర బైఠాయించి ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తతలు తలెత్తకుండా అక్కడ పోలీసులు భారీగా మోహరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి 2024 జూలైలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఆయన పార్టీలో చేరడం పటాన్ చెరు స్థానిక కాంగ్రెస్ నేతలకు ఇష్టం లేదు. అయితే స్థానిక నేతలకు నచ్చజెప్పి గూడెంను పార్టీలో చేర్చుకుంది కాంగ్రెస్ నాయకత్వం. అయితే ఆయన పార్టీలో చేరిన నుంచి తరుచూ ఎమ్మెల్యే అనుచరులు తమపై దాడికి దిగుతున్నారని స్థానిక కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్ శ్రేణులను ప్రోత్సహిస్తున్నారన్నది పటాన్‌చెరు కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్ అనుచరుల వాదన. తమను ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఇబ్బందిపెడుతున్నారని వాళ్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లారు. పలుసార్లు గాంధీభవన్ వేదికగా కూడా మహిపాల్ రెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరుల మధ్య గొడవలు జరిగాయి. ఇప్పటికే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై పటాన్ చెరు కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డికి, పీసీపీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశాయి. ఈ క్రమంలో మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాట శ్రీనివాస్‌గౌడ్ వర్గీయులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో.. దీనిపై పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందన్నది ఆసక్తిగా మారింది.

# సెయిల్ విలీనం వద్దంటోంది

- విశాఖ స్టీల్‌పై కేంద్రమంత్రి క్లారిటీ



**టీ మీడియా, జనవరి 22,విశాఖ:** తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం పెద్ద ఎత్తున ప్యాకేజీ ఇచ్చి ఊపిరి పోస్తుంటే, ప్రైవేటీకరణ సందేహాలు ఎందుకని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎన్డీయే ప్రభుత్వం రూ.13,090 కోట్లు ఇచ్చిందని, భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను విలీనం చేసుకునేందుకుసెయిల్ సిద్ధంగా ఉందన్న ప్రచారం అవాస్తవమన్నారు. నష్టాల్లో ఉన్న కంపెనీని ఎలా విలీనం చేసుకుంటామంటూ సెయిల్ అభ్యంతరం తెలిపినట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. ప్యాకేజీ ఇచ్చి స్టీల్ ప్లాంట్?ను నష్టాల నుంచి గట్టెక్కించాలని, ఆ తర్వాతే విలీనం గురించి ఆలోచిస్తామని సెయిల్ చెప్పినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు.తాజాగా ప్రకటించిన రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీలో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని కేంద్రమంత్రి తెలిపారు.

**కేంద్రం అధికారిక ప్రకటన**

కొంతమంది దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు: ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది అని వెల్లడించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నానని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రైవేటీకరణ ప్రకటించిన తరువాత కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొంతమంది దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ సైతం ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారని గుర్తు చేశారు.సొంత గనులు లేకపోయినా లాభాల్లో: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని, సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదని శ్రీనివాసవర్మ తేల్చిచెప్పారు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక తమకు అప్పగించమని సెయిల్ చెప్పిందని గుర్తు చేశారు. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తామని, ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ప్లాంట్‌లకూ సొంత గనులు లేవని, అయినా కూడా అవి లాభాల్లో ఉన్నాయన్నారు. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.



# విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

**టీ మీడియా, జనవరి 22,అగళి (సత్యసాయి జిల్లా) :** ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు వేస్తుండగా విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మరణించిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా అగళి మండలం దొక్కలపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాయనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్‌మెన్‌గా శివకుమార్ (48) విధులు నిర్వహిస్తున్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని దొక్కలపల్లి ఫీడర్‌లో విద్యుత్ సమస్య రావడంతో ఫీజు వేసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లారు. మరమ్మతు చేసే సమయంలో ఎల్‌సి తీయమని సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్పారు. విద్యుత్ ప్రసరణ ఆగిందన్న ఉద్దేశంతో మరమ్మతుల కోసం ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కారు. విద్యుత్ తీగను పట్టుకోగానే షాక్‌కు గురై శివకుమార్ అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న విద్యుత్ ఎడి, ఎఇ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎడి భూపతి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌పైన ఉన్న మృతదేహాన్ని కిందకు దింపారు. శివకుమార్ భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్వరం మార్చిన ఎమ్మెల్యే.. నవ

-ప్రభుత్వంపై ఫైర్..

-అధికారులపై ఆగ్రహం



**టి మీడియా,జనవరి 23,హైద్రాబాద్ :** ఫుట్‌పాత్ కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సీరియస్ అయ్యారు. ఫుట్‌పాత్ కూల్చివేతలు మొదలు పెట్టాలంటే ఓల్డ్ సిటీ నుంచి మొదలు పెట్టాలంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రభుత్వం అయినా అధికారులకు స్వేచ్ఛను ఇస్తే ఆ ప్రభుత్వాలకు మనుగడ ఉండదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారులు ఒకచోట పనిచేస్తూ బదిలీలతో మరోచోటకి వెళ్తారని... కానీ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా స్థానిక ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తారన్నారు. తాను పుట్టింది, పెరిగింది, రాజకీయ జీవితాన్ని ఇచ్చింది హైదరాబాదే అని అన్నారు.

తనకు రాజకీయం ఇచ్చింది హైదరాబాద్ కాబట్టి తాను ఖైరతాబాద్ నియోజకవర్గానికే పరిమితం కాదని... హైదరాబాద్‌లో ఎక్కడ ప్రజలకు ఇబ్బంది వచ్చినా దానం ముందుంటాడని స్పష్టం చేశారు. గతంలో తాను హైడ్రా విషయంలో మాట్లాడినా.. ఇప్పుడు ఫుట్‌పాత్‌ల విషయంలో మాట్లాడుతున్న అంటే అది ప్రభుత్వానికి చెడ్డపేరు రావొద్దనేదే తన అభిప్రాయమని చెప్పుకొచ్చారు. ఇటీవల మాదాపూర్‌లో ఫుట్‌పాత్‌లపై కుమారి ఆంటీని వేధిస్తున్నప్పుడు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆమె జోలికి పోవొద్దని అధికారులకు ఏ విధంగా ఆదేశాలు ఇచ్చారో.. ఇప్పుడు ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేతల్లో కూడా ముఖ్యమంత్రి అదే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారన్నారు. ఎలాంటి పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చేసే పనుల వల్ల ప్రజల మధ్య తాము తిరగలేకపోతున్నామంటూ వ్యాఖ్యలు చేశారు. పేదల ఇండ్లను అధికారులు తొలగించడం సరైంది కాదన్నారు. ఓల్డ్ సిటీలో అక్రమ నిర్మాణాలు వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మొదలు పెడితే అక్కడి నుంచే తొలగింపులు చేయాలన్నారు. అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు.

కాగా.. జీహెచ్ఎంసీ అధికారులపై దానం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఆపరేషన్ రోప్‌లో భాగంగా చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు వాటిని కూల్చివేసే పనిలో పడ్డారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి అక్రమాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. అయితే జీహెచ్ఎంసీ అధికారుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే అక్కడకు చేరుకుని హల్‌చల్ చేశారు. జీహెచ్ఎంసీ అధికారులకు ధమ్కీ ఇచ్చారు. ఎక్కడి నుంచో ఇక్కడకు బతకడానికి వచ్చి.. ఇక్కడున్న తమను బతకనియ్యరా అంటూ మండిపడ్డారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యే అడ్డుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి..



## ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్లు

**టీ మీడియా, జనవరి 23, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసిన కౌన్సిలర్లు జోస్మిన్- సుధాకర్ రెడ్డి, శంకర్ నాయక్, సాయి వీరితోపాటు చర్చిగాగిలాపూర్ రాజీవ్ గాంధీ శ్రీ శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు పండు కుమార్, మురళి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చి గాగిలాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆశ్రమంలో పిల్లలకు రగ్గులు,అన్నదానం

**టీ మీడియా,జనవరి 23,గోదావరిఖని :** గోదావరిఖని ప్రాంతంలోని విఠల్ నగర్ నివాసి అయిన యువకుడు చంద్రగిరి శ్రీనాథ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడం జరిగిందని,నేడు శ్రీనాథ్ జన్మదినం సందర్భంగా వారి జ్ఞాపకార్థం కొరకు గురువారం రామగుండం తబితా ఆశ్రమంలోని పిల్లలందరికి కుటుంబ సభ్యులు మద్దెల దినేష్ సౌజన్య రగ్గులు అందజేసి అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఏటా తన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ కార్యక్రమాల చేసుకునే వాడని ఈసారి జన్మదినం రోజున మన మధ్య లేకపోవడంతో కుటుంబ సభ్యులంతా దుఃఖసాగరంలో మునుగిపోయారన్నారు. పిల్లలందరికీ రగ్గులు పంపిణీ చేసి అనంతరం భోజనాలు వడ్డించడం జరిగిందన్నారు.





## గ్రామ సభలో ఏఐసిసి ఇన్చార్జి విశ్వనాథన్

**టీ మీడియా, జనవరి 22, దేవరకద్ర:** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం పేరూర్ గ్రామ సభలో ఏఐసీసీ ఇంచార్జ్, తెలంగాణ ఇంచార్జ్ విశ్వనాథన్ తో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శజి. మధుసూదన్ రెడ్డి , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ. అరవింద్ రెడ్డి తదితర నాయకులు. మాట్లాడుతూ ఒజనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు. పేరూర్ కు వచ్చిన రైతు వేదికను వేరే గ్రామానికి తరలించారు. పేరూర్ గ్రామంలో రైతు వేదిక నిర్మాణం కోసం అధికారులు ప్రపోజల్స్ తయారు చేయమని ఇప్పటికే అధికారులను ఆదేశించాము.పేరూర్ లిఫ్ట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం మధ్యలో వదిలేస్తే, పేరూర్ లిఫ్ట్ గురించి ఇరిగేషన్ మంత్రి గారితో మాట్లాడి పేరూర్ లిఫ్ట్ పనులు ప్రారంభింపజేసాం. త్వరలో పేరూర్ లిఫ్ట్ పనులు పూర్తి చేసి ఈ వాన కాలం నాటికి లిఫ్ట్ ద్వారా గ్రామానికి సాగు నీళ్లు అందిస్తాంగత పదేళ్లలో శంకర సముద్రం రైట్ కెనాల్ నుండి పేరూర్ కు నీళ్లు తేలేకపోయారు. త్వరలో శంకర సముద్రం ఆర్ అండ్ ఆర్ ఇష్యూ పరిష్కరించి, శంకర సముద్రం నీటిని పేరూర్ కు అందిస్తాం. అని అన్నారు.

# ప్రేమకు దగ్గరై... రక్త సంబంధానికి దూరమై

-భర్త తీరుతో విసుగుచెంది ఇద్దరు బిడ్డలతో సహా తల్లి ఆత్మహత్య





**టి మీడియా,జనవరి 23,మధిర :** అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులను కాదని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తరుణంలో గాలివాటంగా పరిచయమైన వ్యక్తిని నమ్మి తన జీవితాన్ని అర్పించుకున్నది... ఏ విద్యార్హత ఆర్థిక స్తోమత లేకున్నా తన మనసుకు నచ్చిన వాడిని మతాచారం అడ్డొచ్చినా రక్త బంధాన్ని తెంచుకొని మరీ నమ్మించిన వాడిని మనవాడి జీవనం సాగిస్తోంది... సుఖ సంతోషాలతో కొనసాగిన జీవితాన్ని వదిలి కష్టాలు నష్టాలు పడుతూ దాంపత్య జీవనాన్ని కొనసాగిస్తూ ఈ బంధంతో పుట్టిన ఇరువురు బిడ్డలను సాకుతూ తన గుండె అంతరాల్లో కొనసాగుతున్న బడబాగ్నిని సైతం లెక్కచేయకుండా జీవనం సాగిస్తున్న సౌమ్యురాలు ఈమె... భర్త వ్యవహారం అతని చర్యలు తరచూ బాధించినా తాను మారుతాడు అన్న నమ్మకం జీవనాన్ని సాగిస్తూ వస్తుంది... ఆయన నమ్మకం మరో మారు వమ్మైంది ... చివరకు భర్త చేసిన నేరం పై విచారణకు పిలవడంతో ఆత్మాభిమానం కలిగిన ఈబిడ్డ తనువు చాలించేందుకు సిద్ధమై తన కడుపున పుట్టిన బిడ్డలను కడతేర్చి తాను తనువు చాలించింది... ఈ హృదయ విదారకమైన సంఘటన మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి..

మండల పరిధిలోని నిదానపురం గ్రామానికి చెందిన షేక్ జానీ తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన షేక్ ప్రేజా(28)(మారిన పేరు) ఐదేళ్ల క్రితం మతాంతర ప్రేమ వివాహాన్ని చేసుకుంది. హైదరాబాదులో ఉన్నత చదువులు చదువుతున్న సమయంలో గాలివాటంగా పరిచయమైన బాజీ చెప్పిన మాయమాటలను నమ్మి హిందూ సంప్రదాయంతో విద్యావంతుల కుటుంబానికి చెందిన మృతురాలు దాంపత్య జీవితాన్ని గడిపేందుకు సిద్ధమై తన రక్త సంబంధాన్ని కనిపెంచిన తల్లిదండ్రులను విడిచి వచ్చేసింది. ప్రేమ మోజులో మృతురాలని తీసుకువచ్చిన భర్త బాజీ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించాడు. ఈ క్రమంలోనే తమ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రేజా కూడా గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లేదని తెలిసింది. ప్రస్తుతం బాజీ ఖమ్మంలో ఓ ప్రైవేటు మోటారు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడని తెలిసింది. కాగా బాజీ ఆర్థిక ఇబ్బందులకు తోడు కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థికపరమైన నేర ప్రవృత్తిలో తప్పటడుగులు వేశాడు. వీటన్నింటినీ భరించుకుంటూ వచ్చిన మృతురాలు ఇటీవల జరిగిన ఓ కేసుకు సంబంధించి గురువారం ఉదయం ఖమ్మం చెందిన పోలీసులు విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చి బాజీని వెంట తీసుకొని వెళ్లారు. భర్త తల్లిదండ్రులు తమకున్న రెండు ఎకరాల పొలంలో పనులు చేసుకునేందుకు వెళ్లగా, పోలీసులు వచ్చి వెళ్లిన సమాచారాన్ని వారికి మృతురాలు అందజేసింది. ఈ క్రమంలో అత్తామాములు ఇంటికి వచ్చే సమయానికే ఆత్మాభిమానాన్ని కలిగిన మృతురాలు తన ఇరువురు పిల్లలు మెహక్,(4) మెనురూల్(3) లను దగ్గరికి తీసుకొని తనలో లేని కసాయితనాన్ని ప్రదర్శించి వారిరువురిని కడతేర్చింది. అదే క్రమంలో ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని తనూ తను చాలించింది. ఇది ఇలా ఉండగా, కోడలు ఇచ్చిన సమాచారంతో ఇంటికి వచ్చిన అత్తమామలు కోడలు మనవరాళ్ళు విగత జీవులుగా పడి ఉండడాన్ని గుర్తించి కన్నీరు మున్నీరయ్యారు. స్థానికుల సహకారంతో వీరిని హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ప్పటికీ అప్పటికే ముగ్గురు మృతి చెందారని వైద్యులు గుర్తించారు. క్షణాల వ్యవధిలో హృదయ విదారకంగా జరిగిన ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలు ఎంతో మంచిదని తన కుటుంబం కోసం ఉన్నత సాంకేతిక విద్య చదివిన ఈమె వ్యవసాయ పనులకు కూడా వెళ్లేదని, కేవలం అవమానభారాన్ని భరించలేక మనస్థాపానికి గురై ఇలా చేసి ఉంటుందని గ్రామస్తులు పేర్కొనడం గమనార్హం. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.



## తెలంగాణతో అమెజాన్

# భారీ ఒప్పందం

### రూ.60,000 కోట్ల తో డేటా సెంటర్

బృందం నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకెతో సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం, భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి తెలంగాణలో 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మూడు డేటా సెంటర్లను అభివృద్ధి చేసిన ఈ సంస్థ, అవి విజయవంతంగా నిర్వహణలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన రూ.60,000 కోట్ల పెట్టుబడి ప్రణాళిక డేటా సెంటర్ల విస్తరణలో మరింత ముందడుగు వేయనుంది.ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు ఈ సదుపాయాలు అవసరాలను తీర్చడంలో మద్దతు అందిస్తాయి. అమెజాన్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించాలని సంస్థ ప్రభుత్వం ముందుపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దీనికి తక్షణమే అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు ఇలాంటి భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు నిదర్శనం. ఈ ఒప్పందం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలుకొలుపుగా మారనుంది" అని తెలిపారు.ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రస్తుతం డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందం తెలంగాణ ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న మద్దతు, సమర్థవంతమైన పాలన విధానాలు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

